"బారడు పొద్దెక్కిపోయింది... దిగ్రా సెరువుల"

తొందర చేశాడు ముసలాయన.

"పది గంటలయ్యేసరికి.... సల్లగ మంచుప డిపోతాది"

హాస్యమాడేడు మరో ఆసామి.

"ఇప్పుడు నసిల్లామా రెండు జాముల ఎండ... బీపులు మీద వగ్రగుండ పోసినట్టి గుంతాది".

భుజం మీది గునపాం కిందకి దించుతున్నాడు చెంద్రినాయుడు.


పెనిమిటి నోటి మాట నోటిలోనే ఉంది మెట్టము డిచి, చీరచెడ్డీకట్టు కట్టి చెరువులో దిగింది మణెమ్మ.

మణెమ్మ నుదుటిమీది రూపాయి బిళ్ళంత కుంకుమ బొట్టు సూరీడుతో పోటీ పడుతుంది.

తెచ్చుకున్న చల్దన్నం తపేలాలు గట్టు మీదుంచి పాలోవని చెరువులో దిగి పోయారు ఉపాధి కూలీలు.

ఎండిపోయిన చెరువు ఉపాధి కూలీ ఆకలి కడుపులా ఉంది.

ఎంతముంది పనిలో కొచ్చిందీ ఫీల్డు అసిస్టెంట్ హాజరు చూస్తుంటే... పని చేసిన తరువాత కదా అంచనా వెయ్యాలని వేపచెట్టు కింద కూర్చొని సెల్ ఫోను పాటలు వింటూ... సిగరెట్ కాల్చుతున్నాడు వర్కు ఇన్‌స్పెక్టర్.



# ఎండ పళ్ళు

చింతా అప్పలనాయుడు

చెంద్రినాయుడు నడుంకి తువ్వాలు చుట్టి గునపాంతో పెళ్ళలు పెళ్ళగిస్తుంటే ఆ పెళ్ళల్ని తట్టకెత్తి... బరువు తట్టను తలకెత్తుకొని చెరువు గట్టుమీద పోస్తుంది మణెమ్మ.

మట్టి తవ్వుతూ... ఎత్తుతున్నారు జనం.

గట్టుమీద మన్ను పోసి... ముసిలోడు మణెమ్మ దగ్గరగా వచ్చి...

"ఏది కోడలా అగ్గి" అడిగాడు.

"కూన కూటికేడిస్తే అవ్వ రంకు మొగుడుకేడిసిందట. అంగులం మూడికి ఉండదు. ముట్టించితే మూతికాలిపోద్ది. అవతల పారీ... సుట్ట ముక్కలేక నీను సుట్టుకుంతుంతే.. ఇకటాలు ఇగురొండుతాడు"

ముసలాయన మీద విరుచుకు పడింది మణెమ్మ.

ముసిముసిగా... నవ్వుకున్నాడు చెంద్రినాయుడు.

"వొయిసిందాని తోటి నీకేలరా... నువ్వు సాలగలవేటి?"

ముసిలోణ్ణి వెంటేసుకొచ్చాడు పులిగాడు.

"నీను కాదు... కలబడిపోడానికి... పులితోటి మాట్లాడే కోడలా" తప్పుకున్నాడు ముసిలోడు.

న్నావు గదా? నీలాంటి తెలివి తేటలు నా మొగుడికి లేవు. ఉంటేనే... నైటీ ఏసుకోని... టీ.వీ. ముందల కూకోని సీరియల్ సూసుకోనా''.

ఎత్తిపొడిచింది మణెమ్మ.


ఫీల్డు అసిస్టెంటు మారు మాటాడకుండా ముఖం తిప్పుకున్నాడు.

'మణెమ్మకు ఏదైనా అని కోరి ఎందుకు కొర్రు దిగ్గొట్టుకోవడం' అనుకున్నాడు.

ముసిలోడుకి పల్లు లేవు. కొబ్బరికాయలు పైకి విసిరి అందుకొనే పందెంలో మూతి మీద పడి పళ్ళన్నీ ఊడిపోయాయి.

బోసి నోరు.

''అవున్రా... మామ... పాలపల్లు పడిపో



''ఆ... ఇల్లు దాటితే అందరూ పులులే. ఇంటికెల్తేనే పిల్లికూనలు''.

మళ్ళీ పొడించె మణెమ్మ. గొల్లుమని నవ్వుకున్నారు కూలీలు.

ఉపాధి పని ఊపందుకుంది.

అందరి మీదా ఏదోశక్తి ఆవహించినట్టుంది.

''పది గంటలయినా అవ్వలేదు. అప్పిడే చెమట కారి పోతంది ఒక్కొక్కలికి''.

హాజరు మరోసారి సరిచూసుకుంటూ.... మణెమ్మ నుద్దేశించి చూసీ చూడనట్టు హాస్యమాడేడు ఫీల్డు అసిస్టెంటు గట్టు మీది నుంచే...

పసిగట్టింది మణెమ్మ.

''ఏ సెవటా కారకుంట. ఇల్లు దాటకుంటూ, సిన్నీది సిలకని మల్లి పువ్వునాగుంచి బిల్లు రాయించుకుంత

నాయి కదా... మల్లా ఎప్పుడొస్తాయిరా''.

హాస్యమాడేడు పిల్లా సత్యం.

''వస్తాయిరా అల్లుడా... వస్తాయి. ఏటొడ్డు కెలిపోయినప్పుడు వస్తాయి''

ముసిలోడు ముసిముసిగా నవ్వుతూ చెప్పేసరికి గొల్లుమని నవ్వుకున్నారు జనం.

''ఏం... మొగోడివిరా.. ఏటా... తవ్వడం రా... తవ్వితే వంద కేజీల పెళ్ళ ఒకేసారి రావాల''.

చెంద్రినాయుడు పనితీరు బాగోలేదని చేతులూపుతూ అన్నాడు గంగు నాయుడు.

''ఇప్పుడు మనుషులు.. ఏమి మనుషులు...

కవిత



## విచిత్రాలు

ఎప్పుడూ ఇంతే మనం
ఎవరినో అనుకరించబోయి విఫలమై
ఇంకెవరినో వెక్కిరించబోయి నాలుక తెగి
మనల్ని మనం కనుక్కుంటాం
అనుకరించడం, వెక్కిరించడం ఎందుకని
అప్పుడప్పుడు
మనకిష్టమైన వాటిని తిరగేసి చూస్తుంటాం.
అప్పుడెంత వల్నరబుల్‌గా వుంటారో
మనుషులూ, తాబేళ్లూ, మరికొన్ని.

ఒక చిన్న ఉదాహరణ:
మా వూరికి చెరువు లేదు
దానికి పెదాలూ లేవు.
అయినా ముద్దాడగలదు
తుమ్మల తోపులో, ఒకప్పటి చెరువు
మట్టిమట్టిగా ఎర్ర నీళ్లకుంట
పిచికలకు తన పెదాలనిస్తుంది
దప్పి గొన్న పెదాలను
ఇంకేం, పిట్టలు బాణం ముఖం దూసి
మత్తుమత్తుగా ఎగురుతూ పోతాయి
మా ఊరి పెదాల్ని పక్కూరి చెరువుకిచ్చి
ఎంచక్కా ముద్దులు పెట్టించుకుంటాయి.
ఒక్కోసారి మనం మనుషులను తిరగేసి
చూడ్డం కోసం చిన్న పిల్లలమవుతుంటాం
దేనికో కాళ్లు పెనవేసి తలకిందులవుతుంటాం.
పిల్లలు సరే వాళ్లెప్పుడూ అంతే.
పరాగ్గా మనం పలక మీద 'అ' రాసి ఇస్తే
పలక తిప్పకుండా అలాగే తీసుకుపోయి
తిరగేసిన 'అ' నేర్చుకుంటారు.
మడమ తిప్పని యోధుల్లాగ

వాళ్లు చీటికి మాటికి తిరగబడుతుంటారని
గొణుగుతుంటాం, తిరగబడరా మరి?!
మనల్ని అనుకరించబోయి వెక్కిరించబోయి
విఫలమయ్యాకే వాళ్లను వాళ్లు కనుక్కుంటారు.

–హెచ్చార్కె
040-27178475

ఉల్టా మనుషులు... మా కాలములో అయితేనే''.

దీర్ఘం తీస్తూ... గతాన్ని తవ్వడానికి చూస్తున్నాడు గంగునాయుడు. గంగునాయుణ్ణి అందరూ గొప్పల గంగునాయుడు అంటారు. గంగునాయుడు ఏది చెప్పినా విచిత్రంగానే ఉంటుంది.

కూలీలు గంగునాయుణ్ణి ఆట పట్టించాలని...

''నీలాగ పని చెయ్యడం మా తరమా? నీలాగా పార పని చెయ్యగలమా? ఆకు తియ్యగలమా... బండి తోలగలమా''.

కన్నుగీటుతూనే... కటిపాడు గంగునాయుణ్ణి పులిగాడు.

అందుకున్నాడు గంగునాయుడు.

''అప్పుడికి... నాకు... ఇంకా పాతికి సమచ్చరాలుంతాయి...''

''అవున్రా... ఆడ్నెందుకురా కదిపినారు. నాయిన్నాయినా... నీ తల్లీ తండ్రికి దండం బెడతాను... ఆపురా... గొప్పలు''.

గునపాం భూమిలో ఉంచి... రెండు చేతులూ జోడించి.... అన్నాడు చెంద్రినాయుడు.

చెరువులో ఉన్న జనం ఒకటే నవ్వులు...

తపేలాలమీద వాలుతూ.... మూతల్ని తీయబోతున్న కాకుల్ని అదిలించి... చల్దన్నం తపేలాలు ముందుంచుకొని... ఆవురావురుమని ఆకలి మంటను చల్లార్చుకుంటున్నారు.

చల్దన్నాలు తిన్నాక... ఒకరికొకకు చుట్టలు అంటించుకొని కష్ట సుఖాలు కలబోసుకుంటున్నారు.

తుప్పల్లోనూ, డొంకల్లోనూ అరిచి గీపెట్టిన పిట్టలు ఎండ తాకిడికి వేపచెట్టు కొమ్మలమీద కూర్చుని ముక్కుముక్కూ ముడేసుకుంటున్నాయి.

''ఆపర్రా... కవుర్లు... ఆ ఇంతకొరదా పని పూర్తయ్యేసరికి చీకటి పడిపోద్ది''.

ముసలాయన తొందర చేసేసరికి చెరువులో దిగారు జనం.

గునపాలు కిందికీ మీదికీ ఆడుతున్నాయి.

తట్టలు తలల మీదుగా తరలిపోతుంటే గట్టు మట్టం రానురాను పెరుగు తుంది.

సూరీడు అదేపనిగా నిప్పులు చెరుగుతూంటే... జనాన్ని ఉడికిస్తుంటే... ఆపసోపాలు పడుతున్నారు కూలీలు.

పని మధ్యలో పాటలోనో, మాటలోనో, కమ్మని సరదా కబుర్లతోనో పని వత్తిడిని మరచిపోతున్నారు.

''పొద్దు ములిగిపోతంది''

ఎత్తిన తలదించుతూ అన్నాడు ముసలాయన.

''ఈ వేల్టకి పని చాలించండి'' చెప్పాడు ఫీల్డు అసిస్టెంట్.

గునపాలు భుజాల మీదకి వెళ్ళాయి.

సందెపొద్దు కిరణాలు, వాడిదేరిన గునపాల మొనలమీద పడి ఎండ పూలు పూస్తుంటే... ఒళ్ళంతా చెమటపట్టి ఒంటిని అంటుకున్న కూలీల బట్టలు గాలికి అల్లాడుతూ ఆరుతున్నాయి.

ఊరి పొలిమేర పొలం గట్లమీద ఉపాధి కూలీలు నడుస్తుంటే... వాళ్ళ తలల మీదుగా పిట్టల గుంపులు తరలిపోతున్నాయి. పశువులు... సాలల్లోకి... కోళ్ళ గూలల్లోకి చేరిపోతున్నాయి.

ఇల్లు చేరుకున్నారు చెంద్రినాయుడు మణెమ్మ.

***

ఎర్రగా రాజుకుంది పొయ్యి. పొయ్యి ముందు కూర్చుంది మణెమ్మ.

పడమటి కొండల్లోకి జారిపోయిన సూరీడు మళ్ళీ తిరిగొచ్చి మణెమ్మ పొయ్యిలో తూరినట్టుంది.

'రోజూ ఉపాధి పనికెళ్ళి ఒళ్ళు పుల్లు జేసుకుంతన్నాము. ఆ డబ్బులు ఎప్పుడు అందుతాయో! తలుపు తియ్యడానికి బెంగనాగుంది. ఉప్పుగడ్డో ఉల్లిపాయో కొనాలంటే కళ్ళు తూలిపోతన్నాయి. వోరపోడు వొచ్చి పడతాడు గావాల. వొచ్చినాడా ఊపిరితియ్యడు. ఊనీపారం నేదని యీ గుంటడు బడి మానేసినాడు. ఈ మనిసి ఏటీ పట్టించుకోడు... నా కొచ్చింది ఇంస. సిన్నప్పుడు మా అమ్మ ఎనకాల గుండారి పట్టుకోని ఏలబడీ దాన్ని. నువ్వేలే... పొలానికి... ఎండపళ్ళు తింతావు అనీది మా యమ్మ. నిజంగా పళ్ళుంతాయిగాల అనుకుండీ దాన్ని... ఇప్పుడు తెలుస్తంది. ఆ ఎండపళ్ళ రుసేటో!'.

మణెమ్మ తనలో తానే మాట్లాడుకుంటుంది.

''అమ్మా! ఏటయినా కొనుకుంటాను. ఒక రూపాయి ఉంటే యియ్యే'' అడిగేడు కొడుకు ఆరేళ్ళ తౌడు ఆట నుండి వస్తూ...

''కూడునేదురా గురవా అంటే పులుసేసి బుక్కెత్తాన్నాడట నీలాంటోడే... ఎల్లు... ఎల్లి... మీ అయ్యనడిగి తీసుకో కట్టలు''.

కళ్ళెర్రగించి పొయ్యిలో నున్న కట్టె పుల్లను విరిచి కొట్టబోయింది. దూరంగా పారిపోయాడు తౌడు.

''ఏటే.... ఏటయ్యింది.... ఎందుకు కొడతన్నావు ఆడ్ని'' దగ్గరకు తీసుకున్నాడు కొడుకుని.

''కొట్టరు ముద్దించుతారు. రూపాయిలు కావాలట. రూపాయిలు.. ఇల్లా కత్తల రూపాయిల సెట్టుంది.

ఇరగ్గాసెత్తంది... దులుపుతాను''.

గొణుగుతూనే ఉంది.

''ఆపుతావా నొడుములు... వందలు అడిగినాడా... వేలడిగినాడా''.

కొడుకును వెంటేసుకొచ్చాడు చెంద్రినాయుడు.

''అలగ ముద్దించబట్టే... ఇలగ తయారైనాడు''.

కోపంగానే ఉంది మణెమ్మ.

''అయిపోనాయా.... సికార్లు.... ఈదిలోన ఏటిసేత్తావు. పెద్దగుర్రాలకి పల్లుతోముతావు. ఆ మంచం చూసినావా ఎలాగుందో... కుక్కి అయి పోయి... దోనిలాగుంది... ఇర్రించితే తప్పా... కావిడేసుకోని నీలసుక్కలు తెస్తే... పెళ్ళం సుకప డిపోతాది. నీనూ... నీతో పాటుగే సాము జేసు కొని వొచ్చినానా. సందు దొరికితే సల్లగ జారిపో తావు''.

మణెమ్మ మండుతున్న పొయ్యిలా మండిపో తుంది.

'ఇంటికొస్తే... ఇది ఇలగే నొడుముతాది' అను కున్నాడు.

''అయితే ఏటంతావు సెప్పే'' విసుగ్గా అడి గాడు.

''అలగడుగు. రేపు కోటా బియ్యము వొస్తాయి. ఇడిపించుకోమా? నెలంతా ఏటి తింతాము. కార్డు పద్దులోన ఉండిపోయింది. ఇడి పించు కోవాల. పిల్లడికి ఊనీపాం తియ్యాల. బిందిలోడికి డబ్బులివ్వాల. ఇంట్లోను ఏటీ లేదు. ఏటీ పట్టించుకోవు. బెల్లం గొట్టిన రాయిలాగ ఉంతావు. నీను కాపరానికొచ్చిన్నుంచి సూత్త న్నాను. నీటిత్తవేటో నాకు బోదపడ్డేదు''.

''ఎగిర్ని పిట్టకి మసాలా నూరుతావే... డబ్బులు అందకుండ ఆ బిందిలేల తీసుకు న్నావు''.

ఎత్తి పొడిచాడు.

''బిందిలేల... నీకేటో అక్కర్నేదు. సాయంత్ర మయ్యే సరికి సారా సుక్క లుంటే సాల్లు. నీ సిగ్గు బొగ్గులవ్వ. నీ వొంటిల సిగ్గుకండ ఉందా లేదా? అందుకే దేశి మెలిపోదుమన్నాను. ఉపాధి పని అనుకోని ఉండి పోనావు''.

ఊగిపోతుంది మణెమ్మ.

చెంద్రినాయుడు సిగరెట్ తీసి వెలిగించబో యాడు..

''ఇప్పుడేల సిగరెట్టు... ఆటికయితే ఉంతాయి డబ్బులు... వొండీసినాను.. బుక్కవేటి?''.

తీసిన సిగరెట్ జేబులో ఉంచుకున్నాడు.

పెరట్లోని గోలెంలోకి నీళ్ళలో కాళ్ళూ చేతులు కడుకున్నాడు.

''ఎందుకలగైపోతావే... రేపు డబ్బులు అందు తాయా?

ఎవులుకి యివ్వవొలిసినవి ఆలకిచ్చిత్తే... ఎవ్వలూ నోరెత్తరు. నీకేల? నీను సూసుకుం తాను. నువ్వు అనవసరంగ బీపీ పెంచుకోకు''.

చెబుతూనే... పీటమీద కూర్చున్నాడు.

చెంద్రినాయుడు అన్నం తిన్నంత సేపూ మణెమ్మ మాట్లాడుతూనే ఉంది.

అన్నం తిని నోట్లోని నీళ్ళు వీధిలోకి ఉమ్మి... పై మీద గావంచాతో చేయి తుడుచుకున్నాడు. మంచం మీద అలిగి పండుకున్న కొడుకును చూశాడు.

''నాయినా... నీకు ఎన్ని రూపా యలు కావాలిరా... రేపు నీకు ఎయ్యి రూపాయలు కావాలంటే యివ్వగ లను. ఈరోజు నయా పైసా అయినా ఇవ్వలేను''.

కొడుకు తల నిమిరి ఓదార్చాడు.

''ఎయ్యే రూపాయి డబ్బులు యివ్వడానికి సేతగానోడివి. ఎయ్యి రూపాయిలు ఇచ్చెత్తవు. ఉట్టికేగ నమ్మ సొర్గానికేగిందట''.

ఇంటిలో చేతులు ఊపుతుంది మణెమ్మ.

కొడుకుతో కాసేపు మాట్లా డుతూ... మంచంమీద చేరబడ్డాడు చెంద్రినాయుడు.

ఎంగిలి గిన్నెలు తోమి, తోమిన గిన్నెల్ని పొయ్యిమీద కాలేసి... అలస టగా మంచం మీద వాలిపోయింది మణెమ్మ.

***

కుచ్చెరిపాక మీదికి ఎగిరి. మెడ సాచి... రెక్కలు కొడుతూ... 'కొక్కొ రోకో' మని కూసింది గొరాజానోలు కోడి పుంజు.

'జిండాకు మండాకు, మండాకు జిండాకు' కోడి కూతకు వంత కలిపి నట్టు బొరికి వెంకడి డప్పువరసలు మణెమ్మ చెవిలో పడి... మణెమ్మ గుండెలయ ఆ డప్పు వరసలకు శృతి కలిపినట్టయితే... డప్పు వినిపిస్తున్న వైపే చూస్తు ఉండిపోయింది మణెమ్మ.

పోస్టాఫీసు దగ్గరికి పాసు పుస్తకాలు పట్టుకొని రావాలని, ఉపాధి బిల్లులు మంజూరు అవుతా యని ఆ దండోరా సారాంశం.

చీపుర్ని మూల చేరవేసింది.

ఇంటిలో కెల్లి పొయ్యి అంటించింది. కొడుకు వైపు చూసింది. తౌడు లేచాడు గానీ మంచం మీదే ముసుగేసుకొని కూర్చున్నాడు.

''అవున్రా... ఏడి రా మీ అయ్య. తెల్లారీసరికి కల్లు తాగేడానికి ఎలిపోనాడేటి. నువ్వెందిరా మంచం దిగవు. పురటాల్లాగ.

ఆ పొయ్యిలో అంటుకున్న మంటలాగే మండి పోతుంది మణెమ్మ.

''నాకు రూపాయి ఇస్తే గానీ... మంచం దిగను'' ముసుగు సరి చేసుకున్నాడు.

''లంచమిస్తే గానీ... మంచం దిగవని మాట... ఇత్తానుండు బీపి మీద'' గొణుగుతూనే ఉంది.

''ఏదీ గండడికి ఎన్నుమీద చురకేత్తాను''.

నాలుక అడ్డంగా కరిచి, పొయ్యిలో కాలు


ఈడు... జోడు ... అందం... ఐశ్వర్యం
కళ్యాణం ... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చ్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్. 500 073.
ఫోన్స్ : 040 - 23747777, 9391999999

FREE online Registration & Free search



www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com



అమీర్‌పేట | నెల్లూరు
కూకట్‌పల్లి | తిరుపతి
దిల్‌షుఖ్‌నగర్ | కర్నూలు
విజయవాడ | (చెన్నయ్) టి.నగర్
గుంటూరు | బెంగుళూర్
తెనాలి | సేలం
విశాఖపట్నం | మధురై
రాజమండ్రి | వెల్లూరు
కాకినాడ | తిరుచి
ఖమ్మం | పాండిచ్చేరి
ఒంగోలు | ఈరోడ్
 | ఏలూరు

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.


తున్న కట్టె పుల్లను తీసి మంచం దగ్గరి కొచ్చేసరికి ముసుగుతీసి వీధిలోకి పరిగెట్టాడు తౌడు.

''మీకెందిరా రాకుంటంది. పొద్దుపోతే తండ్రి, పొద్దు దూరితే కొడుకు.. నా పేనాలు తింతన్నారు''.

''తెల్లారిందే దండకం సదవడానికి''

వస్తూనే అన్నాడు చెంద్రినాయుడు.

సికార్లు అయిపోనాయిగాల... పెట్టిలోను పుస్తకం తీసి పోస్టాఫీసు కెళ్ళు. అందిన డబ్బులు ఆరిపీసి చేతులో తీసుకొని యిచ్చీకు. నీనేటి సెంద్రమతినా... అమ్మీసి అప్పులు తీర్సడానికి... నన్నెవులు కొంతారు.

అట్ట గుర్రం నాగున్నాను.

''నీకేటి తక్కువే.... బుర్ర దువ్వుకోని పువ్వులు ముడుసుకుంటే..

బాబు నాగూతావు''.

అందిన ఉపాధి డబ్బులు జాగ్రత్తగా తెస్తే... అవసరాలు, అప్పులు తీర్చుకోవచ్చునని మణెమ్మ ఆరాటం.

''అమ్మే.. ఆకలేత్తంది. బువ్వెయ్యవే'' వస్తూనే అడిగాడు తౌడు.

''పలకర్రసేసినావురా పోసిమొకమోడా'' పట్టుకు దొరకలేదని, తండ్రిని పిలవలేదని జుత్తం దుకొని వీపు మీద రెండే రెండు దెబ్బలేసింది.

ఏడుపు రాగమెత్తుకున్నాడు తౌడు.

''ఇప్పుడు తినురా... సల్లంది. చీపి పొంగడమ్మై పోయింది. ఆ పొంగడం నంచుకోని తినురా'' తౌడు చేస్తున్న అల్లరిని పసిగడుతూ అన్నాడు పక్కింటి ముసిలాయన.

''మణెమ్మా!'' ఎవరో పిలిచినట్టయితే అటు వేపే చూసింది మణెమ్మ.

ఎదురుగా గడపలో బిందెలోడు.

''బిందెలు తీసుకోని రెండు వారాలైపోయింది. సావుకారి నాకాసి పులి చూసినట్టుగ చూస్తన్నాడు'' నేరుగా మణెమ్మ ముఖంలోకి చూస్తూ అడిగాడు.

''ఈ వేల డబ్బులు అందుతాయి. అదిగోటి పుస్తకం పట్టుకోని మా ఆయన పోస్టాఫీసుకెల్లాడు. నీ డబ్బులు నీ కిచ్చెత్తాను'' బ్రతిమలాడింది మణెమ్మ.

''సరే నీను పక్కూరుబోయి మళ్ళీ వస్తా'' వచ్చిన దారినే వెళ్ళాడు బిందె వ్యాపారి.

''బుక్కుదువురా.. ఇదా సల్లంది'' గెంజన్న గిన్నెలో వేసి పిలిచింది తౌడును.

ససేమిరా అన్నాడు. యూనీఫాం కొనేవరకు తిననని మొరాయించాడు.

''ఆహా! ఇవాల... ఇలగా... తండ్రీ కొడుకులు... ఇలాగే.. ఇసిగించండి... ఏదో ఒకరోజు గులికిలు మింగుతాను. అప్పుడు హాయిగా ఉందురు''.

మణెమ్మ మల్లెలు తొక్కుతూనే ఉంది. వస్తున్న కోపాన్ని ఆపుకోడానికి ప్రయత్నిస్తూనే ఉంది. వంట పూర్తయ్యాక పొయ్యి ఆర్పి పోస్టాఫీసు వీధి వేపు అడుగు వేసింది.

'ఏయ్యే! జనం... ఊకలోబోస్తే ఊకరాల్దు' అనుకుంది.

పెనిమిటి ఎక్కడున్నాడోనని కళ్ళు చేరడేసి చేసుకొని చూసింది. జనం మధ్య కనిపించాడు.

మణెమ్మకు ఆశ్చర్యంగా ఉంది.

చెరువు పనిలో కనిపించని కొత్త ముఖాలు 'క్యూ'లో ఉండడాన్ని తన కళ్ళను తానే నమ్మలేక పోయింది.

తలెత్తి చూసింది.

జనం ఒకటే గుసగుసలు. ఏదో గొడబ జరిగినట్టుంది. చెంద్రినాయుడు జనం మధ్యలో ఎవరినో ఎదిరిస్తున్నాడు.

రెండడుగులు వేసింది.

''ఏటర్రా మనోలు... ఏటి జరుగుతంది'' అడిగింది.

''ఇంకేటి జరగాల... నాలుగు వారాల్లుంచి పనికెళ్తన్నామా? ఒక్క వారానికే డబ్బులొచ్చినాయట''.

అందరి నోటా అదేమాట...

మణెమ్మకు నోట మాట రాలేదు. తలతిరిగినట్టయ్యింది. క్షణంలో తేరుకుంది.

''ఏటి సేత్తాను. ఎండల బడతాను. భవిష్యత్తు చీకటే అనిపించింది మణెమ్మకి. గుంపును సమీపించింది.

''అందుకే దేశియెలిపోదుమన్నాను. ఉపాధి అనుకోని ఉండిపోనాడు తాగుముచ్చోడు''.

చెంద్రినాయుడు మండిపోయాడు. నిప్పుమట్టిన కోతిలా అయ్యాడు.

''నువ్వెందుకు పారొచ్చినావే నంజికూతరా'' కళ్ళెర్రగించి పళ్ళు పటపటా కొరికి ఎదురుగా ఉన్న ముసలోడు కర్రదీసి మణెమ్మ వీపు మీద ఒక్కటే కొట్టాడు దెబ్బ''.

ఎవరో ... చెంద్రినాయుడు చేతిలోని కర్రలాక్కొకి రాగాలు పెడుతున్న మణెమ్మను ఇంటికి తీసుకొచ్చారు.

యూనీఫారం కొనమని గుండారి పట్టుకుని లాగి మారాం చేశాడు తౌడు.

పెనిమిటి మీది కోపానికి, పిల్లాడు చేస్తున్న అల్లరికి జుత్తందుకొని నేలకేసి బాదింది కొడుకుని.

బుగ్గిలో పొర్లి పొర్లి రాగాలు పెడుతూ ఏడుస్తున్నాడు తౌడు.

బిందెలాయన రానే వచ్చాడు.

''ఇదుగో... మణెమ్మా... నా డబ్బులు నాకు యివ్వు. లేదూ కాదంతే. నా బిందెలయినా నాకివ్వు'' తొందర చేశాడు.

తల తీసేసినట్టయ్యింది మణెమ్మకి.

ఏదో ఒకటి తేల్చమని గోల చేస్తున్నాడు బిందెలాయన.

''నీ కెవుడ్రా... అరులివ్వమన్నాడు. ఇచ్చేవరకు ఆగితే ఆగు లేదంటే మర్యాదగా ఎలిపో''.

అందిన ఆ కొద్దిపాటి డబ్బులతో (మందు) సారా తాగి తూలుతూ వచ్చాడు చెంద్రినాయుడు–

''ఏవీ డబ్బులు'' అంటూ లేని సత్తువను కూడగట్టుకొని లేచి దగ్గరకెళ్ళి అడిగింది మణెమ్మ.

''అక్కడిచ్చిన డబ్బులు సాలవే. ఇంకా యిక్కడివ్వాలా'' గొట్టబోయాడు చెంద్రినాయుడు.

ఎవరో అడ్డుకున్నారు.

మీ తగువుల్తోటి నాకేల... నా డబ్బులు నాకివ్వండి...

మొండికేశాడు బిందెల వ్యాపారి.

''ఇదరా నీ డబ్బులు తీసుకోరా'' కర్ర పట్టుకొని కొట్టడానికి చెంద్రినాయుడు వెంట పడుతుంటే..

''ఒరే డబ్బులు ఇవ్వలేకపోతే... మర్యాదగా చెప్పుకోవాలగానీ... ఇదేమి పనిరా''.

చెంద్రినాయుడ్ని మందలిస్తున్నారు.

తౌడు రాగాలు తీసి ఏడుస్తూనే ఉన్నాడు.

పిల్లాడి కోరిక తీర్చలేనందుకు మణెమ్మకు బాధగానే ఉంది.

బిందెలు అరువు తీసుకున్న పాపానికి వీధిలో పరువు పోయింది.

'కష్టానికి నిష్టూరమా' అనుకుంది.

చాలీ, చాలక పేనం రాకపోక, ఇచ్చినట్టే యిచ్చి ఆ కొద్దిపాటి డబ్బుల్నీ తిరిగి తీసుకుంటున్న ఏలిన వారి నిర్వాకమూ, ఎంతకీ మనిషిలో మార్పురాని పెనిమిటి తీరు.. అంతా అయోమయంగా ఉంది మణెమ్మకి.

''ఈ అలివేణి నోట వచియించెడు ఒక్కొక్క మాట..

ఒక్కొక్క వజ్రాయుధమ్మై...'' చెంద్రినాయుడు తాగిన మైకంలో వొచ్చీరాని నాటకం పద్యాలు పాడుతున్నాడు.

బిందెల వ్యాపారిని ఎవరో సర్ది చెబుతున్నారు.

'ఈ బతుకు బతికినకంట... సచ్చిపోవడమే మంచిదనుకుంది మణెమ్మ'.

దిగ్గున లేచింది. ఇంట్లోకి పరుగెత్తి... దబీమని తలుపులేసుకుంది.

చెంద్రినాయుడు తాగిన మత్తులో పద్యాలు పాడుతూనే ఉన్నాడు.

''ఒర్రే... మనోలు... మణెమ్మ తలుపులేసుకొని... ఎన్నుపట్టికి కోక ఏలాడ దీసుకుంతంది'' కిటికీ లోంచి చూసి ఓ యువకుడు పెద్దగా కేకేశాడు.

అందరూ అటువేపే పరుగుతీశారు. ... గోలగా!

*

రచయిత సెల్ నెం :94417 13185

